విషయము నంబరు: 22

రి.క నం. 341/87, వాబ్-2,

విషయము:- లేఔటు - సర్వే నం.258/1,2, 260/బి, గండి గుండము గ్రామములో సుశీల ఎంటర్ ప్రైజెస్ మరియు సీతారామ అసోషియేషను వారు పెట్టిన లేఔటు ఆమోదము గూర్చి.

- - - - - - - -

సుశీల ఎంటర్ ప్రైజెస్ మరియు సీతారామ అసోషియేట్స్, విశాఖపట్నం మేనేజింగు పార్ట్ నరు గండి గుండము గ్రామములో సర్వే నం.258/1,2 మరియు 260/బి లేఔటు ఆమోదము చేయమని కోరిరి. సదరు లేఔటును సర్పంచ్, గండిగుండము గ్రామ పంచాయితీ వారి లేఖ తే 11-12-83 ది లో నగరాభివృద్ధి సంస్థ ఆమోదము కొరకు పంపిరి.

పై లేఔటును క్షుణ్ణముగా పరిశీలించి ఈ దిగువ చెప్పబడిన కారణముల వలన తిరస్కరించిరి. పైన ప్రతిపాదించబడిన లేఔటు వ్యవసాయము అడవుల పెంపకము ఏరియాలో ఉండుట చేతను మరియు ఇది పట్టణాభివృద్ధికి సంబంధించిన విషయములలో అనగా రోడ్లు, కాలువలు, నీరు, విద్యుత్ సదుపాయములకు చాలా దూరముగా నున్నది.

ఈ తిరస్కరించబడిన ఆఫీసు ఉత్తర్వులు తే 7-10-85 దీన వారికి తెలియ జేయడ మైనది.

మేనేజింగు పార్ట్ నర్, సుశీల ఎంటర్ ప్రైజెస్ మరియు సీతారామ అసోషియేషను వారి లేఖ తే 2-2-87 దీన ఈ దిగువ చెప్పబడిన కారణముల వలన వారి లేఔటును తిరిగి పరిశీలించి ఆమోదించవలసినదిగా కోరిరి.

1. ఈ లేఔటు ముడసరలోవ గ్రీన్ బెల్టుకు పది కిలో మీటర్ల కు పైగా దూరములో నున్నది.
2. గుహ నిర్మాణములతో నిండి యున్న అడవివరం గ్రామం ఈ ముడసరలోవ గ్రీన్ బెల్టు అడవివరం గ్రామం మరియు సొంటాం ము రోడ్డునకు ప్రారంభములోనే విడదీయబడినది.
3. ఈ ప్రదేశము వ్యవసాయమునకు అనుకూలమైన ఏటి నీటి వనరులు కూడా లేవు.
4. ఈ లేఔటు పెందుర్తి, ఆనందపురం హైవే రోడ్డుకు ఒక ఫర్లాంగు దూరంలో సొంటాం-అడవివరం రోడ్డులో నున్నది ఇది ఇటు పెందుర్తి మరియు అటు సింహాచలమునకు ఆరు కిలో మీటర్ల దూరములో నున్నది. మరియు ఈ లేఔటు రెండు పెద్ద రహదారుల జంక్షను ఎదుట లో నివాస యోగ్యమునకు అను కూలములో నున్నది. మరియు సింహాచలం - సొంటాం ము రోడ్డులో నేటు గవరు మెంటు పరిశ్రమలకు బ్యాంకు ఉద్యోగాలకు సంబంధించిన అనేకములైన లేఔట్లు ఉన్న వి. కావున వారి లేఔట్లుకు అనుమతించ వలసినదిగా కోరు చున్నారు.

పైన చెప్ప బడిన కారణముల వలన ఈ లేఔటును అచ్చటి పరిసరముల అభివృద్ధిని ఉద్దేశించి క్షుణ్ణముగా పరీక్షించడ మైనది. ఈ కోరతమును పరిశీలించిన పిమ్మట ఈ దిగువ నుదహరించిన అభివృద్ధి కారణకములు కనుగొనడ మైనది.

:: 2 ::

ఈ ప్రదేశములో ఏ.ఎమ్.జి.హెచ్ మరియు లెప్రసీ హాస్పిటల్ కలదు. సౌభాగ్య రాయపురం ఇ.డబ్ల్యు.ఎస్ గృహ నిర్మాణకాలనీ, ఒక కోళ్ల ఫారం కూడా కలదు. మరియు అడవివరం - సింహాచలం రోడ్డులో ఆరు పంచాయితీ లేఔట్లు ఉన్నవి మరియు వెందుర్తి - ఆనందపురం రోడ్డులో సినిమా థియేటరు, 3 పారిశ్రామిక వాడలు సుమారు 600 ఎకరములు ఏ.పి.ఐ.ఐ.సి.వారి భూ అధిగ్రహణలో పారిశ్రామిక వాడలు నిర్మాణము కొరకు స్థలము సేకరించబడు చున్నది. రెండు ఇ.డబ్ల్యు.ఎస్. కాలనీలు మరియు కొన్ని పంచాయితీ లేఔట్లు ఉన్నవి. ఈ విషయములను ఇందు జతపరచిన ప్లానులో చూపించ బడినవి.

రీజనల్ మాస్టరుప్లాను ప్రపోజల్ యొక్క వి.ఎమ్.ఆర్.సబ్బవరం వెందుర్తి, అడవివరం రోడ్డు నివాస యోగ్యముల కొరకు చాలా ముఖ్యమైనదిగా ఉన్నది. మరియు సబ్బవరం, వెందుర్తి, సింహాచలం, ఆనంద పురం, ప్రాంతములు చాలా ముఖ్యమైన అభివృద్ధి స్థావరములుగా గుర్తింప బడినది. ఈ అభివృద్ధి స్థావరములు చాలా దగ్గరలోనే అభివృద్ధి చెందే అవకాశములున్నవి. సింహాచలం మరియు వెందుర్తి జంక్షనలు పారిశ్రామిక వాడలలో పనిచేయుచున్న ఉద్యోగుల కొరకు నివాస యోగ్యముగా తప్పనిసరియైన అభివృద్ధి చెందవలసి యున్నది. ఎందుకనగా ఏ.పి.ఐ.ఐ.సి. వారి పారిశ్రామికవాడల నిర్మాణము ఇచ్చటికి సమీపములోనే అనగా గుర్రంపాలెం గ్రామములో జరుగు చున్నది. మరియు మాస్టరు ప్లాను ప్రకారము ఈ ప్రదేశమును నివాస యోగ్యములకు ఉపయోగములకు ఉపయోగ పడు ప్రాంతముగా నిర్ణయించడ మైనది.

అందువలన ఈ ప్రాంతములో నున్న అభివృద్ధికి దృష్టిలో వుంచుకొని మరియు ముందు ముందు అభివృద్ధి జరగవలసిన కార్యములను ఉద్దేశించుకొని మాస్టరు ప్లాను ప్రకారము నివాస యోగ్యములకు ఉపయోగపడు ప్రాంతములుగా నిర్ణయించుటచేత సుమారు ఎ.8.53 సెంట్లు స్థలము సర్వే నం.258/1,2 గండిగుండం గ్రామము లోని ఈ లేఔటును అనుమతించుట కొరకు నిర్ణయించి, సవిస్తర లేఔటు తయారు చేసి, ఉంచడ మైనది. ఈ లేఔటును యొక్క విశిష్టతలు ఈ క్రింది విధముగా నున్నవి.

| | | |
|---|---|---|
| లేఔటు యొక్క విస్తీర్ణము | | ఎ. 8.53 సెంట్లు |
| ప్లాటెడ్ ఏరియా | 5.05 | 59.22 శాతము |
| రోడ్డు ఏరియా | 2.56 | 30.00 " |
| ఖాళీ స్థలము | 0.92 | 10.78 " |
| ప్లాట్ల సంఖ్య | 80 | |
| ప్లాట్ల కొలతలు | 40 ఇంటు 70 | |
| | 40 ఇంటు 60 | |

ఈ లేఔటును నగరాభివృద్ధి సంస్థ ఆమోదము కొరకు ఉంచడ మైనది.

22.

22. మార్గదర్శక సూత్రములు పరిధిలో యున్న యెడల లేఔట్‌ను ఆమోదించవచ్చునదిగా ఉపాధ్యక్షుల వారిని నియామకము చేయుచూ తీర్మానించడమైనది.